తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
15 నవంబర్ 2025
సంపుటి 88
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## జూబ్లీహిల్స్ లో
# కాంగ్రెస్ ఘన విజయం
## - మాగంటి సునీతపై నవీన్ యాదవ్ జయకేతనం

- 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ ఘన విజయం
- తొలి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు కాంగ్రెస్ ఆధిపత్యం
- ఈసీ నుంచి వెలువడిన అధికారిక ప్రకటన



తరంగాలు న్యూస్, డెస్క్, నవంబర్ 15 : అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించి జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమైన తొలి రౌండ్ నుంచి చివరి వరకు నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ ఏకపక్ష విజయాన్ని నమోదు చేశారు. శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు పోలయ్యాయి. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి దీపక్ రెడ్డి 17,061 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. లెక్కింపు ప్రక్రియలో ఏ దశలోనూ బీఆర్ఎస్ అభ్యర్థి కాంగ్రెస్‌కు పోటీ ఇవ్వలేకపోయారు. రౌండ్ రౌండ్‌కు మెజార్టీని పెంచుకుంటూ నవీన్ యాదవ్ తన గెలుపును సులభతరం చేసుకున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన ఈ కీలక ఉప ఎన్నికలో విజయం సాధించడం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ గెలుపు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాజకీయంగా మరింత బలాన్ని చేకూర్చింది. ఫలితాలు వెలువడిన వెంటనే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు.

## ఉప ఎన్నిక ఎలా జరిగిందో అందరికీ తెలుసు - కేటీఆర్

- జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ఓటమిపై స్పందించిన కేటీఆర్
- ప్రతిపక్ష పాత్ర పోషిస్తూనే ఉంటామన్న కేటీఆర్
- కార్యకర్తలు, మాగంటి సునీత ఎంతో కష్టపడ్డారన్న కేటీఆర్



తరంగాలు , డెస్క్, నవంబర్ 15 :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రతిపక్షంగా తమ పాత్రను కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. నిర్విరామంగా కృషి చేసిన కేసీఆర్ బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో కష్టాలకోర్చి పనిచేసిన కార్యకర్తలకు ఆయన నమస్సులందించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ గెలుపొందాలని స్థానిక నాయకత్వం ఎంతో శ్రమించిందని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం తామేనని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఇకపై ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన ఉద్ఘాటించారు. వ్యక్తిగత సమస్యలు ఉన్నప్పటికీ పార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు ఎంతో ఉత్సాహంగా పనిచేశారని కేటీఆర్ అన్నారు. గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ సమర్థవంతమైన పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు.

మాగంటి సునీతకు రాజకీయ అనుభవం లేకపోయినా ఎంతో కష్టపడ్డారని ఆయన ప్రశంసించారు. ఒక విధంగా ఆమె పోరాటమే చేశారని కొనియాడారు. గత రెండేళ్లుగా బీఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీగా అద్భుతమైన పాత్రను పోషిస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రజా సమస్యలను ప్రధానంగా ఎంచుకొని పోరాడుతున్నామని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప ఎన్నికల్లో తాము ఎంతో నిజాయతీగా పోరాడామని ఆయన స్పష్టం చేశారు.

ఈ ఎన్నికలు ఎలా .....

3

## రాహుల్ గాంధీకి 95వ ఓటమి

- అవార్డులు ఉంటే అన్నీ ఆయనకే దక్కేవి..!
- బీజేపీ నేత మాలవీయ ఎద్దేవా
- రాహుల్ గాంధీ కీలక స్థానాన్ని చేపట్టినప్పటి నుంచి కాంగ్రెస్ 95 సార్లు ఓడిందన్న మాలవీయ
- ఇందుకు సంబంధించిన మ్యాప్‌ను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్న మాలవీయ



తరంగాలు న్యూస్, డెస్క్, నవంబర్ 15 : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైంది. దేశ వ్యాప్తంగా జరిగిన పలు ఉప ఎన్నికల్లోనూ ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. అయితే, తెలంగాణ లోని జూబ్లీహిల్స్, రాజస్థాన్ లోని అంటా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాఘట్‌బంధన్ ఓటమి పాలుకావడమే కాకుండా, కాంగ్రెస్ కేవలం 5 స్థానాలకే పరిమితమైంది.

ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై బీజేపీ విమర్శలు గుప్పించింది. గత రెండు దశాబ్దాలలో జరిగిన ఎన్నికల్లో రాహుల్ గాంధీ 95 సార్లు ఓడిపోయారని బీజేపీ నేత అమిత్ మాలవీయ వ్యంగ్యాస్త్రాలు సంధించారు....

3


## ఈ ఓటమిపై బీజేపీ నాయకులు ఏం సమాధానం చెబుతారు - రాజాసింగ్

- కాంగ్రెస్ తమ అభ్యర్థిని గెలిపించుకోవడానికి కృషి చేసిందన్న రాజాసింగ్
- బీజేపీ నేతలు మాత్రం తమ అభ్యర్థిని ఓడించేందుకు పనిచేశారని ఆరోపణ
- కాంగ్రెస్ నాయకులను చూసి బీజేపీ నాయకులు నేర్చుకోవాలని సూచన
- కిషన్ రెడ్డి, సంజయ్, లక్ష్మణ్‌లు బీజేపీ భ్రష్టుపట్టిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు



వివరాలు 3 లో..

## బీహార్‌లో ఎన్డీయే చారిత్రాత్మక విజయం..
# 203 స్థానాలతో సునామీ




- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం
- 243 స్థానాలకు గాను 203 సీట్లను కైవసం చేసుకున్న కూటమి
- గతంలో కంటే రెట్టింపు సీట్లు సాధించిన జేడీయూ
- 34 స్థానాలకే పరిమితమై కుదేలైన ప్రతిపక్ష మహాగఠబంధన్
- ఘోరంగా దెబ్బతిన్న ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీ
- మరోసారి బీహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు

తరంగాలు న్యూస్, డెస్క్, నవంబర్ 15 : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఓట్ల లెక్కింపు పూర్తి కాగా... మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను ఏకంగా 203 సీట్లను కైవసం చేసుకున్న ఎన్డీయే, డబుల్ సెంచరీ మైలురాయిని దాటింది. ఈ భారీ విజయంతో బీహార్‌లో మరోసారి డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది.

ఈ ఎన్నికల్లో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ (యునైటెడ్) 85 సీట్లతో అద్భుతమైన పునరాగమనం చేసింది. 2020 ఎన్నికల్లో కేవలం 43 సీట్లు మాత్రమే గెలిచిన జేడీయూ, ఈసారి రెట్టింపు స్థానాలు దక్కించుకోవడం విశేషం. కూటమిలోని ఇతర పక్షాలైన ఎల్‌జేపీ (ఆర్‌వీ) 19, హెచ్‌ఏఎం 5, ఆర్ఎల్ఎం 4 స్థానాల్లో విజయం సాధించాయి. ఉపముఖ్యమంత్రులు సామ్రాట్ చౌధరీ, విజయ్ కుమార్ సిన్హా సహా గాయని మైథిలీ ఠాకూర్, శ్రేయసి సింగ్ వంటి ప్రముఖులు గెలుపొందారు.

మరోవైపు, ప్రతిపక్ష మహాగఠబంధన్ ఈ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. 2020లో 110 సీట్లు గెలుచుకున్న ఈ కూటమి, ఈసారి కేవలం 34 స్థానాలకే పరిమితమైంది. తేజస్వి యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ 75 సీట్ల నుంచి 25 స్థానాలకు పడిపోగా, కాంగ్రెస్ పార్టీ 19 నుంచి 6 సీట్లకు దిగజారింది. ఇది కాంగ్రెస్ చరిత్రలోనే రెండో అత్యంత పేలవమైన ప్రదర్శన. వామపక్షాలు 3 సీట్లకే సరిపెట్టుకున్నాయి.

ఈ ఫలితాలతో బీహార్ రాజకీయాల్లో ఎన్డీఏ తన పట్టును మరింత బిగించినట్లయింది. ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్, ఎన్డీఏ కూటమి పాలన కొనసాగడం ఖాయమైంది.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు



జఫర్గఢ్ ప్రతినిధి, నవంబర్ 14, (తరంగాలు) : గత నెల ఈ నెల 11వ తారీఖున హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఎర్రగట్టు గుట్ట సమీపం లోని కిట్స్ ఇంజనీరింగ్ కాలేజిలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా, హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి, ములుగు, జనగామ యి ఎస్ జీ ఫ్ అండర్ 17 ఇయర్స్, అండర్ 14 ఇయర్స్ అథ్లెటిక్స్ సెలక్షన్స్ లో జఫర్ గడ్ మోడల్ స్కూల్ విద్యార్థులు టి. విజయ్ మంచి ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సెలెక్ట్ అయ్యారని జఫర్గఢ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీకాంత్ తెలిపారు. జిల్లా స్థాయిలో టి విజయ్ 1500 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం సాధించారు ఈనెల 15 16 తేదీలలోహైదరాబాద్ లోని జింఖానా స్టేడియంలో జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారు. విద్యార్థుల ఎంపిక పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీకాంత్, పిఈటిలు బి రాజు,ఏ.శ్రీనాథ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులు అభినందించారు.

# చెక్కుల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ







జఫర్గఢ్ ప్రతినిధి, నవంబర్ 14,(తరంగాలు) : స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పైన ఎస్ కన్వెన్షన్ హాల్ నందు స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు కడియం శ్రీహరితో పాటుగా స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంర్ఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.సంధర్భంగా మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ- పేద వర్గాల ప్రజలు అనారోగ్య కారణాల వల్ల వివిధ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకుని అప్పుల పాలైన ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఈరోజు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. వరంగల్ హన్మకొండ లేదా హైదరాబాద్ లో ఎక్కడైనా ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స తీసుకుని వాటికి సంబంధించిన బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఎంతో కొంత ఆర్థిక సహాయాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, నాయకులు ఇల్లందుల శ్రీనివాస్,మారపల్లి ప్రభాకర్, గాడిపాక సుధాకర్ బాబు, రమేష్ గౌడ్, యాదగిరి, అశోక్, సంపత్ రెడ్డి, జపాల్ రెడ్డి,సందీప్, ప్రజా ప్రతినిధుల మండల పార్టీ ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు హాజరయ్యారు.

# ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్







కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్ 14, తరంగాలు: కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో పొట్టి శ్రీరాములు సెంటర్ నందు దన్నసరి పిఏసిఎస్ వారి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు.బ్రాండెడ్ ఔషధాలకు సమానంగా జనరిక్ ఔషధాలు పనిచేస్తాయన్నారు. తక్కువ ధరలో ప్రజలకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ప్రభుత్వ సంస్థల సహకారంతో ఈ కేంద్రాలు నడుస్తున్నాయని కనీస ఖర్చుతో మెరుగైన వైద్యం అందించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిఏ సిఎస్ చైర్మన్ మర్రి రంగారావు,మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, ఆర్టీవో నెంబర్ రావుల మురళీ, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, చిలువేరు సమ్మయ్య గౌడ్, ఎమ్మార్వో, వివేక్, ఎంపీడీవో క్రాంతి కుమారి, వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు, వెంకన్న, డైరెక్టర్లు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను బానిసలుగా మార్చేందుకే శ్రమశక్తి నీతి

- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,నవంబర్.14, తరంగాలు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం శ్రమశక్తి నీతి, 2025 పేరుతో తెచ్చిన నూతన లేబర్ పాలసీ కార్మికులను బానిసలుగా మార్చేందుకు కుట్ర అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ విమర్శించారు. శుక్రవారం కేసముద్రం మండల సీఐటీయూ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మరిన్ని లాభాలు పెంచేందుకు శ్రమ శక్తి నీతి, 2025 పేరుతో తెచ్చిన నూతన కార్మిక విధానం రాజ్యాంగంలోని సామాజిక న్యాయం, సమానత్వం, శ్రమకు తగిన గౌరవం లాంటి అంశాలకు విరుద్ధంగా ఉందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న కోట్లాదిమంది కార్మికుల సంబంధించిన అంశాలను కార్మిక సంఘాలతో సంప్రదించకుండా ఏకపక్షంగా తేవడం దారుణమైన చర్యయని తెలిపారు. దేశంలో నిర్మాణరంగ కార్మికులకు చట్టాలు అమలు కావడం లేదని, రవాణా రంగ కార్మికులకు నిర్దిష్ట పనిగంటలు లేకుండా పోయాయని, హమాలీ ఇతర అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు.నూతన కార్మిక విధానం ప్రకారం నాలుగు లేబర్ కోడలు అమలుచేసి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే కుట్ర దాగి ఉందని తెలిపారు. అంగన్వాడీ, ఆశా, ఐకెపి వివోఏ, ఆర్ పి, గ్రామ పంచాయితీ, మున్సిపల్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.




**సీఐటీయూ మండల నూతన కమిటీ ఎన్నిక**

అనంతరం 25 మందితో కేసముద్రం, ఇనుగుర్తి మండలాల ఉమ్మడి నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా జల్లే జయరాజు ఎన్నికైనారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి సమ్మెట రాజమౌళి, తాడబోయిన శ్రీశైలం, సలీమా, సుజాత, రజని, స్వరూప, రాధ, లక్ష్మి, మురళి, శ్రీనివాస్, మంగిలాల్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, రాంమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు సరికావు

- **ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్య సంఘాలు విద్యార్థి సంఘాలపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి**
- **వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్యకారచరణ కమిటీ**



వరంగల్ ప్రతినిధి, నవంబర్ 14, తరంగాలు : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రైవేట్ స్కూల్స్, ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘాలు గురువారం హనుమకొండ కలెక్టరేట్ ముందు జరిగిన కార్యక్రమంలో విద్యార్థి సంఘాలను ఉద్దేశించి మాట్లాడిన వ్యాఖ్యలు విద్యార్థి సంఘాల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మొగలి వెంకట్ రెడ్డి (పి డి ఎస్ యు), గడ్డం నాగార్జున (ఏఐఎండీఎస్), హకీం నవీద్ (ఏఐఎస్బి), భాష బోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్) , బి. నరసింహారావు (పి డి ఎస్ యు), మంద శ్రీకాంత్ (ఎస్ఎఫ్ఐ)లు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యా-జమాన్యాలు చేసిన వ్యాఖ్యల్ని బేశరతుగావెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఒకరిద్దరూ చేసిన చిన్న పొరపాటును అన్ని విద్యార్థి సంఘాలకు ఆపాదించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థి సంఘాలు విద్యార్థుల హక్కుల కోసం, విద్యార్థుల సంక్షేమం కోసం పనిచేస్తున్నాయి. కానీ యజమాన్యాలు విద్యార్థి సంఘాలకు మాకు ఏం సంబంధం అని మాట్లాడటం చాలా సిగ్గుచేటన్నారు. ఇప్పటికే యజమాన్యాలు అన్ని విద్యార్థి సంఘాలను కలిపి ఒకే ఘాటున కట్టి సమాజంలో విద్యార్థి సంఘాల గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. విద్యార్థి సంఘాలను బిచ్చగాళ్లంటూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అంతటితోటే ఆగకుండా పరిధి దాటి విచక్షణ కోల్పోయి మాట్లాడటం ఎంతవరకు సరైందని ప్రశ్నించారు. దీన్ని వెంటనే వెనక్కి తీసుకోకుంటే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు మేం బాధ్యులం కాదు అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు స్టాలిన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు, కళ్యాణ్, జస్వంత్, సాయికుమార్, ప్రశాంత్, రాహుల్, (ఏఐఎస్ఎఫ్) నాయకులు సిపతి వినయ్, (పిడిఎస్యు) జిల్లా కార్యదర్శి రాచకొండ రంజిత్, ముషరఫ్

# ఉప ఎన్నిక ఎలా జరిగిందో అందరికీ తెలుసు - కేటీఆర్




మొదటిపేజీ తరువాయి..
అందరికీ తెలుసని ఆయన అన్నారు. వాటి గురించి తాను మాట్లాడదలుచుకోలేదని అన్నారు. ప్రచారం ముగిసే వరకు ఒక విధంగా, ముగిసిన తర్వాత మరో విధంగా జరిగాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2014 నుంచి 2023 మధ్య ఏడు ఉప ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ ఒక్క దాంట్లో కూడా గెలవలేదని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ఒకటి రెండు కార్పొరేటర్ సీట్లు మాత్రమే వచ్చాయని ఆయన గుర్తు చేశారు.

ప్రజా సమస్యలను, ఆరు గ్యారెంటీలను, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకువెళతామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని రకాలుగా కవ్వించే ప్రయత్నం చేసినా సంయమనం పాటించామని ఆయన వెల్లడించారు. తమ హయాంలో జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం రూ. 5 వేల కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజా సమస్యలపై పోరాటానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయ్యే వరకు శ్రమిద్దామని ఆయన అన్నారు.

జాతీయస్థాయిలో చూస్తే బీఆర్ఎస్ ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చిందని వస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. బీఆర్ఎస్‌కు ఈ ఉప ఎన్నిక ఒక చిన్న ఎదురుదెబ్బ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ ఎన్నో ప్రలోభాలు పెట్టినా దీటుగా ఎదుర్కొని మంచి ఓటింగ్ సాధించామని అన్నారు. దొంగ ఓట్ల గురించి తాము స్పష్టమైన ఆధారాలు ఇచ్చామని, పోలింగ్ రోజు కూడా మాగంటి సునీత ఈ వ్యవహారాన్ని బయటపెట్టారని ఆయన గుర్తు చేశారు.

ఫిరాయింపు ఎమ్మెల్యే విషయమై బెంగాల్‌లో హైకోర్టు స్పష్టమైన తీర్పు వెలువరించిందని ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో కూడా పదిచోట్ల ఉప ఎన్నికలు రావాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఒక్క ఉప ఎన్నికకే కాంగ్రెస్ చాలా కష్టపడిందని, ఇక పదిచోట్ల ఉప ఎన్నికలు వస్తే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను తీసుకువస్తారేమోనని ఆయన వ్యాఖ్యానించారు. 'ఆర్-ఎస్ బ్రదర్స్ 'పరస్పర సహకారంతో బాగా పనిచేశారని ఎద్దేవా చేశారు. ఈ ఉప ఎన్నికలో అది స్పష్టంగా కనిపించిందని ఆయన అన్నారు.

# రాహుల్ గాంధీకి 95వ ఓటమి



మొదటిపేజీ తరువాయి.. కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ కీలక స్థానాన్ని చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు వివిధ రాష్ట్రాల్లో ఆ పార్టీ 95 సార్లు ఓడిపోయినట్లు చూపే మ్యాప్‌ను మాలవీయ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.

2004 నుంచి 2025 వరకు జరిగిన వివిధ ఎన్నికల్లో రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ అనేకమార్లు విఫలమైందని, ఇది రాహుల్ గాంధీకి మరో ఎన్నిక, మరో ఓటమి అని మాలవీయ వ్యాఖ్యానించారు. బీహార్‌లో తాజాగా ఎదురైన ఓటమితో రాహుల్ 95 సార్లు ఓడిన రికార్డును సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ఓటముల్లో అవార్డులు ఉంటే అవన్నీ ఆయనకే దక్కేవని, రాహుల్ గాంధీ వరుస పరాజయాలను చూసి ఓటమి కూడా ఆశ్చర్యపోక తప్పదని ఎద్దేవా చేశారు.

# ఈ ఓటమిపై బీజేపీ నాయకులు ఏం సమాధానం చెబుతారు - రాజాసింగ్

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు, డెస్క్, నవంబర్ 15 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఫలితాల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థిని గెలిపించుకునేందుకు కృషి చేస్తే, బీజేపీ నేతలు మాత్రం తమ అభ్యర్థిని ఓడించేందుకు పనిచేశారని సంచలన ఆరోపణలు చేశారు.

కాంగ్రెస్ నాయకులంతా ఏకతాటి పైకి వచ్చి నవీన్ యాదవ్ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారని ఆయన అన్నారు. కానీ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని ఓడించేందుకే కొందరు బీజేపీ నాయకులు పనిచేశారని ఆరోపించారు. అందుకే కనీసం డిపాజిట్ కూడా దక్కలేదని అన్నారు. దీనిపై బీజేపీ రాష్ట్ర నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులను చూసి బీజేపీ నాయకులు చాలా నేర్చుకోవాలని సూచించారు. రాష్ట్ర బీజేపీ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో భంగపాటు తప్పదని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ ఓటమికి బాధ్యులెవరో చెప్పాలని డిమాండ్ చేశారు.

బీజేపీని కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్ పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. వీరి కారణంగా పార్టీ అధికారంలోకి రావడం లేదని, పైగా పార్టీ కోసం పనిచేసిన వారిని ఎదగనీయడం లేదని ఆరోపించారు. తాను ప్రత్యేకంగా ఎవరినీ లక్ష్యంగా చేసుకోవడం లేదని, కానీ పార్టీ పరిస్థితి చూసి బాధతో ఈ మాటలు మాట్లాడుతున్నానని అన్నారు.

# జూబ్లీహిల్స్ తీర్పుతో బీఆర్ఎస్ పార్టీకి సెలవు ప్రకటించారు - మహేశ్ కుమార్ గౌడ్



తరంగాలు, డెస్క్, నవంబర్ 15 : జూబ్లీహిల్స్ తీర్పుతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి సెలవు ప్రకటించారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి చోటులేదని మరోసారి రుజువైందని అన్నారు. రానున్న రోజుల్లోనూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. నవీన్ యాదవ్‌ను గెలిపించిన ఘనత ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తది అని అన్నారు.

# నాపై దుష్ప్రచారం చేసి గెలవాలనుకున్నారు
## - 'జూబ్లీహిల్స్' విజేత నవీన్ యాదవ్



తరంగాలు, డెస్క్, నవంబర్ 15 : గతంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేయలేదని, ప్రజలకు ఆ విషయం చెప్పుకోలేక తమపై దుష్ప్రచారం చేసి ఎన్నికల్లో గెలవాలని చూసిందని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అన్నారు. ప్రజలందరూ తమ ఓటుతో బీఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారాలను తిప్పికొట్టారని ఆయన అన్నారు. రిటర్నింగ్ అధికారి నుంచి ధృవీకరణ పత్రం అందుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారీ మెజార్టీతో గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

తన విజయం కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై నమ్మకంతో ఓట్లు వేశారని ఆయన అన్నారు. ఈరోజుతో ఎన్నికలు ముగిశాయని, మనమందరం కలిసి మన ప్రాంత అభివృద్ధి కోసం పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు తనపై తప్పుడు ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు. బెదిరిస్తే ప్రజలు ఓటు వేసే రోజులు ఎప్పుడో పోయాయని ఆయన అన్నారు. తనను నమ్మి ఓట్లు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపిన నవీన్ యాదవ్, నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# "కర్మ హిట్స్ బ్యాక్"...
## - జూబ్లీహిల్స్ ఫలితాల నేపథ్యంలో కవిత ఆసక్తికర ట్వీట్



తరంగాలు, డెస్క్, నవంబర్ 15 జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. "కర్మ హిట్స్ బ్యాక్" అంటూ ఆమె 'ఎక్స్' వేదికగా చేసిన ఈ ట్వీట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఎవరి పేరును గానీ, ఏ పార్టీ పేరును గానీ, ఏ అంశాన్ని గానీ ప్రస్తావించకుండా ఆమె కేవలం మూడు పదాల్లో ట్వీట్ చేయడం గమనార్హం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడిన తరుణంలో ఆమె ఈ ట్వీట్ చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ సుమారు 24 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. బీఆర్ఎస్ ఓటమి నేపథ్యంలోనే కవిత ఈ ట్వీట్ చేశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

# ఫ్యాన్సీ నెంబర్ల వేలంతో
## రవాణాశాఖకు రూ. 65 లక్షల ఆదాయం




తరంగాలు, డెస్క్, నవంబర్ 15 ఫ్యాన్సీ నెంబర్ల వేలం ద్వారా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖకు భారీ ఆదాయం సమకూరింది. ఒక్కరోజులో ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయానికి రూ. 65,38,889ల ఆదాయం వచ్చిందని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేశ్ తెలిపారు. వివిధ ఫ్యాన్సీ నెంబర్లను పలువురు ప్రముఖులు దక్కించుకున్నట్లు ఆయన వెల్లడించారు.

అత్యధికంగా టీజీ09హెచ్ 9999 నెంబర్‌కు రూ. 22,72,222లు పలికింది. అతితక్కువగా టీజీ09జే 0003 నెంబరుకు రూ. 1,15,121 ఆదాయం వచ్చింది.

టీజీ09హెచ్ 9999 నెంబర్‌ను రూ. 22,72,222లకు హానర్ ప్రైమ్ హౌసింగ్ ఎల్ఎల్‌పీ అధినేతలు దక్కించుకు న్నారు. టీజీ09జే 0009 నెంబర్‌ను రూ. 6,80,000లకు మెస్సర్స్ దండు ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం, టీజీ09జే 0006 నెంబర్‌ను రూ. 5,70,666లకు సాయి సిల్క్ కళామందిర్ లిమిటెడ్ యాజమాన్యం, టీజీ09జే 0099 నెంబర్‌ను రూ. 3,40,000లకు మెస్సర్స్ గోదావరి ఫార్చ్యూన్ సంస్థ, టీజీ09జే 0001 నెంబర్‌ను రూ. 2,60,000లకు శ్రీనిధి ఐటీ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దక్కించుకున్నాయి.

టీజీ09జే 0005 నెంబర్‌ను రూ. 2,40,100లకు నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ, టీజీ09జే 0018 నెంబర్‌ను రూ. 1,71,189లకు రోహిత్ రెడ్డి ముత్తు, టీజీ09జే 0007 నెంబర్‌ను రూ. 1,69,002లకు కొండవరపు శ్రీనివాస్ నాయుడు, టీజీ09జే 0077 నెంబర్‌ను రూ. 1,41,789లకు మీనాక్షి పవర్ ప్రైవేట్ లిమిటెడ్, టీజీ09జే 0123 నెంబర్‌ను రూ. 1,19,999లకు ఆకుల మాధురి, టీజీ09జే 0003 నెంబర్‌ను రూ. 1,15,121లకు జీఎస్.ఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ కైవసం చేసుకుంది.

# ఎమ్మెల్యే నాగరాజు ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 14,తరంగాలు : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా 99వ డివిజన్ వెంగళరావు నగర్ పరిధిలోని జవహర్ నగర్ బస్తీ 210, 211, 212, 213, 214, 215, 216 బూత్‌లలో గతం కంటే ఎక్కువ మెజారిటీ సాధించడంతో పాటు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన సందర్భంగా, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే నాగరాజు ను అభినందించారు. అనంతరం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఘన విజయం



సాధించిన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం శ్రీ బట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,





మంత్రులు ఉత్తమ్ , కోమటిరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకాటి, వివేక్ సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనకు ప్రజల తీర్పు జూబ్లీహిల్స్ గెలుపు

## - టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

హైదరాబాద్, నవంబర్ 14,తరంగాలు : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపు అని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు ఎంత దుష్ప్రచారం చేసినా ఓటర్లు ప్రతిపక్షాల కుట్రలను పసిగట్టి, అభివృద్ధికే పట్టంకట్టారన్నారు. ఉపఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, అభివృద్ధి సమీక్షలు చేస్తూనే, మరోవైపు కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను పోరుకు సమాయత్తపరిచి, నవీన్ యాదవ్ గెలుపుకు బాటలు వేశారని బండి సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ. అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా దూసుకెళుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల మద్దతు నేడు జూబ్లీహిల్స్ లో వెల్లడైందన్నారు. గత పదేళ్లలో జూబ్లీహిల్స్ ప్రజలకు ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదనీ, అందుకే ఆ పార్టీ నాయకులకు ప్రజలు తాజా తీర్పుతో కర్రుకాల్చి వాతపెట్టారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రెండు ఉప ఎన్నికలు కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో వచ్చాయని, ఈ రెండింటిలోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో రేవంత్ రెడ్డి వ్యూహాలు ఫలించాయని బండి సుధాకర్ గౌడ్ అన్నారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పీసీసీ కార్యవర్గం అంతటినీ సమన్వయపరిచి, విజయం



సాధించడంలో సీఎం రేవంత్ రెడ్డి సఫలీకృతులయ్యారన్నారు. రాష్ట్రంలో ఇకపై ఏ ఎన్నిక జరిగినా కాంగ్రెస్ పార్టీదే విజయమని బండి సుధాకర్ గౌడ్ పునరుద్ఘాటించారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి ప్రదాతలకు క్షీరాభిషేకం

- **మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహణ**
- **ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా.మురళి నాయక్**

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 14, తరంగాలు : కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్ చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై పాలాభిషేకం చేశారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఎమ్మెల్యే డా. మురళి నాయక్ భారతదేశపు తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ రోడ్లు డ్రైనేజీలకు అంతర్గత రోడ్లకు ,100 ఏళ్లకు జరగవలసిన అభివృద్ధి నేటి నుండే జరిగే విధంగా కృషిచేసిన స్థానిక నాయకులు ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ ఐక్యతతో అభివృద్ధిలోకి పాటుపడాలని 61 కోటి 82 లక్షల రూపాయలు అభివృద్ధికి నిధులు రావడం,ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం తర్వాత ఇక్కడికే ఇంత భారీగా నిధులు రావడం అభినందనీయమని, ఇందుకు ముఖ్య కారకులు, వేం నరేందర్ రెడ్డి అని వారన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ సభ్యులు దశ్రు నాయక్, బండారు





వెంకన్న, అంబటి మహేందర్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, చిలువేరు సమ్మయ్య గౌడ్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, బనిశెట్టి వెంకటేష్, రఫీ, బాలు, చిన్న వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి ఆపన్న హస్తం



జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 14,(తరంగాలు) : మండలలో సూరారం గ్రామానికి చెందిన యాతం సంధ్యారాణి అనే విద్యార్థినిని పలువురు దాతలు ముందుకు వచ్చి ఆదుకున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. సూరారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని జఫర్గడ్ లోని కస్తూరి బా పాఠశాలలో ఇంటర్ వరకు చదివి మండల టాపర్ గా నిలిచింది. జనగాంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.యస్సీ నర్సింగ్ కోర్సులో సీటు పొందడం జరిగింది.కాగా కళాశాలలో జాయిన్ కావాలంటే ఆరు వేల రూపాయల ఫీజు చెల్లించాలి.ఫీజు కట్టలేని నిస్సయ స్థితిలో ఉన్న విద్యార్థిని పరిస్థితి తెలుసుకున్న మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అంచూరి యగందర్ -కమల శుక్రవారం కస్తూరీ బా పాఠశాల కు వెళ్ళి విద్యార్థినికి ఆరువేల రూపాయలను అందించడం జరిగింది. అదేవిధంగా అంచూరి సురేష్ , మహ్మద్ ముజీబ్ , ఉల్లి శివరాజు, భూక్య కి మా నాయక్ కలిసి ఒక్కొక్కరు ₹1000 చొప్పున మొత్తంగా 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని విద్యార్థినికి అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ స్వప్న తోపాటు ఉపాధ్యాయనీలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 14, తరంగాలు : భారతదేశపు తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్నా హరినాథ్ మాట్లాడుతూ..పిల్లలు దేశ భవిష్యత్తు మాత్రమే కాదు, సమాజానికి వెలుగు చూపే దీపాలనీ,వారి ప్రతిభ, కలలు, సృజనాత్మకత దేశ అభివృద్ధికి పునాదులనీ చాటి చెప్పిన పండిట్ నెహ్రూకి పిల్లలపై ఉన్న ప్రేమ, ప్రగతిశీల ఆలోచనలు మనందరికీ స్ఫూర్తి అని అన్నారు.ప్రతి విద్యార్థి ఆనందంగా, ఆరోగ్యంగా, ధైర్యంగా, విద్యలో విశ్వాసంతో ముందుకు సాగాలనీ పిలుపునిచ్చారు.వారి వ్యక్తిత్వ వికాసం, విద్యా అభివృద్ధి, నైతిక విలువల పెంపుకు విద్యార్థులు కృషిచేయాలన్నారు.అనంతరం విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఇంకా ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు గుండు సురేందర్ వీసం నర్సయ్య, వెలమాల భాస్కర్, అప్పాల నాగరాజులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,నవంబర్. 14 తరంగాలు : కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో పాఠశాలకు వచ్చి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం ఎంతగానో ఆకట్టుకుంది.విద్యార్థులు రంగురంగుల దుస్తులు ధరించి పాఠశాలకు వచ్చి పాటలు పాడుతూ, నృత్యాలు వేస్తూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ " నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు. మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోపడతాయి. చదువు మాత్రమే కాదు, సృజనాత్మకత, క్రమశిక్షణ, పరస్పర సహకారం కూడా మీలో పెరగాలి. మీరు నవ్వుతూ, నేర్చుకుంటూ ఎదుగుతూ ముందుకు సాగాలి. గురువులను గౌరవించడం,తల్లిదండ్రుల మాట వినడం,కష్టపడి చదవడం ద్వారా జీవితంలో విజయాలు సాధించవచ్చు" అని చెప్పారు.విద్య పట్ల విద్యార్థులు అభిరుచి పెంపొందించుకోవాలని, స్కూల్ అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగడమే కాకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమతా ఇంటిగ్రేటెడ్ ప్లేవె స్కూల్‌లో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్

- గాంధీ భవన్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు.



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్.14, తరంగాలు : మన చాచా నెహ్రూ...జోహార్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా శుక్రవారం సమతా ప్లేవే స్కూల్ నందు చిల్డ్రన్ డే సెలబ్రేషన్లు ఘనంగా నిర్వహించడం జరిగింది..ఇందులో భాగంగా వివిధ వేషధారణలతో విద్యార్థులు అలంకరించుకోవడం మరియు వివిధ రకాల ఆటలలో విద్యార్థులు పాల్గొని చాచా నెహ్రూ గారిని స్మరించుకుంటూ ఆయన దేశానికి చేసిన సేవలను,చాచా నెహ్రూ పిల్లల పట్ల ఏ విధంగా మమేకమై విద్యార్థులకు దిశా సూచనలు చేస్తూ భవిష్యత్ తరాలకు దేశభక్తితో కూడిన మంచి పౌరులుగా ఉండాలనే ఆయన ఆశయలను గుర్తు తెచ్చుకున్నారు... స్కూల్ యాజమాన్యం టీచర్స్ పిల్లలను ఉద్దేశించి చాచా నెహ్రూ యొక్క గొప్పతనాన్ని మరియు ప్రతి ఒక్కరూ అనుభవించే బాల్యం.. దేవుడు ఇచ్చిన ఒక వరం లాంటిదని అభం శుభం తెలియని ఈ పసి మనసులలు పుష్పించే పూ తోట లాంటివని ఈ బాల్యం నుంచే ప్రతి పిల్లవాడు దేశభక్తితో కూడిన మంచి అలవాట్లను అలవర్చుకొని దేశం కోసం పోరాడే ఒక నెహ్రూ,గాంధీ లాంటి దేశభక్తులుగా తయారు కావాలని విద్యార్థులందరికీ తెలియపరిచారు అదే విధంగా ఆయన జన్మదిన సందర్భంగా జ్యోతి ప్రజ్వలన తో పాటు విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. పిల్లలనృత్యాలు వివిధ కల్చరల్ ఆక్టివిటీస్ నిర్వహించడం జరిగింది... ఈ యొక్క కార్యక్రమంలో కరస్పాండెంట్ బాణాల నాగరాజు ప్రిన్సిపాల్ పరిదల కర్ణాకర్ టీచర్స్ జ్యోతి, లలిత,ప్రజ్ఞ,పద్మ,సిమ్రాన్,పూర్ణిమ, లక్ష్మీ,మమతలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఐసిటి అకాడమీతో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం




హైదరాబాద్, నవంబర్ 14, తరంగాలు : హైదరాబాద్ లో జరిగిన ఐసిటి అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన బ్రిడ్జ్2025 కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ఫలినేవెల్ త్యాగరాజన్ చేతుల మీదుగా అకడమిక్ అలయన్స్ ప్రోగ్రామ్ పై శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మి నారాయణ, డీన్ డాక్టర్ వి సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ ఐసిటి అకాడమీ సి ఈఓ శ్రీకాంత్ ద్వారా అవగహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ అవగహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ( ఎల్ఓటి), కృత్రిమ మేధస్సు (ఏఐ) రంగాలలో వారి సామర్థ్యాలను పెంచడానికి కావాల్సిన శిక్షణా కార్యక్రమాలను రూపొందించడం వంటి అంశాలతో పాటు విద్యార్థుల మరియు అధ్యాపకులకు నూతన ఆవిష్కరణల కోసం వర్క్‌షాప్‌లు, హ్యాకథాన్‌లు మరియు నెట్‌వర్కింగ్ ఈవెంట్‌లను నిర్వహించడంలో, మార్గనిర్దేశం చేయడంలో ఈఅవగాహన ఒప్పందం ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం ద్వారా మా విద్యార్థులు నూతన సాంకేతిక రంగాలలో ముందంజలో ఉండే అవకాశం కలుగుతుంది. తాజా టెక్నాలజీలు, పరిశ్రమ అవసరాలు వారికి చేరువ కావడంలో ఇది ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ప్రదర్శింప చేయడానికి వారికి దాని పైన పూర్తి అవగాహన కల్పించడానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గితిక మాట్లాడుతూ ఇలాంటి అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులు అధ్యాపకులు పరిశోధన చేయడంలో ఎంతో తోడ్పాటున అందిస్తుందని ఉన్నత విద్యా అభ్యసించడంలో ఇది సహకారంగా ఉంటుందని తెలిపారు. కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకులు ఈ అవగాహన ఒప్పందం ద్వారా పరిశోధన పై మక్కువ పెంచుకొని నూతన ఆవిష్కరణల తో ఉపయోగపడే మంచి ఆవిష్కరణలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లొమా ఇన్‌ఛార్జి కృష్ణ ప్రసాద్, విభాగాధిపతులు డా. ప్రణతి, డా. జ్యోతి, డా. చార్యులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్ అంత కాంగ్రెస్ వన్ సైడ్

- యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్





కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,నవంబర్. 14, తరంగాలు : జూబ్లీహిల్స్ నియోజవర్గ ఉప ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో వల్లాల నవీన్ యాదవ్ గెలుపొందిన సందర్భంగా శుక్రవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకుని ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లం గణేష్ యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఫలితం ప్రజల తీర్పు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై ప్రజల నమ్మకానికి ఇది నిదర్శనం అని అల్లం గణేష్ తెలిపారు.జూబ్లీహిల్స్ ప్రజలు ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టారని రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ రఫీ ఖాన్,మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండీ రషీద్ ఖాన్,మంచ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు చందు, ఎండీ అలీం,ముజ్జు షేక్,బోడా ముని,తోట సుధాకర్,భూక్యా అరుణ్, నియోజవర్గ కార్యదర్శి మహేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు హరి కృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఎండి సమీర్,సన్నీ, బానోత్ అభిషేక్, కొండేటి కళాధర్, సేవల్,సముద్రాల మహేష్,కిరణ్,సిద్దు,చంటి, షోయబ్, అక్షిత్, వివేక్, లక్ష్మిన్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి టి డబ్ల్యూ జె ఎఫ్ ఆర్థిక చేయూత



పరకాల నవంబర్ 14 తరంగాలు : పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్టు సూదమల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా టి డబ్ల్యూ జె ఎఫ్ పరకాల నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో, జర్నలిస్టు మిత్రులు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టి యు డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిజాన్ని వృత్తిగా చేసుకొన్న జర్నలిస్టులకు వృత్తిపరంగా గాని, ప్రభుత్వ పరంగా గాని ఎలాంటి ఆర్థిక భరోసా లభించడం లేదన్నారు. జర్నలిస్టు సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే జర్నలిస్టులమలు దుర్భేది జీవితాలను అనుభవిస్తున్నారని అన్నారు. శ్రీనివాస లాంటి అనేక మంది జర్నలిస్టు కుటుంబాలు వారి అనంతరం ఆర్థిక భరోసా లభించకపోవడంతో పేదరికంలో మగ్గుతున్నాయి అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జర్నలిస్టు సంక్షేమం కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీనివాస్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టివి రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, టిడబ్ల్యూజే అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు గూడేలి నాగేంద్ర, డివిజన్ కార్యదర్శి కోకిల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కొల్లూరి చందు, ఉపాధ్యక్షులు ఏకు రవికుమార్, సహాయ కార్యదర్శి దొమ్మటి అంబేద్కర్,బొల్లెపెల్లి రాజు ,చుక్క సతీష్ ,ఐలి విజయ్,సిలివేరు రాజు,సిలువేరు మనోహర్, కోడెపాక దేవేందర్,ఓదెల శివకుమార్,జి.రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎవ్వరూ దళారులను నమ్మవద్దు

- 48 గంటల్లో రైతుల ఖాతాలోకి డబ్బులు
- రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- అన్నదాతలను ఆదుకోవడమే ధ్యేయం





కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 14, తరంగాలు : శుక్రవారం కేసముద్రం మండలంలోని పెనుగొండ గ్రామం, ధన్నసరి గ్రామాల్లో పిఏసిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజున స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రకియను పారదర్శకంగా నిర్వహించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ తెలియజేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించమని ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు.తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి 5వ సారి కొనుగోల్లు జరుపుతున్నామని, ఎప్పటిలాగే ఏ సెంటర్లో కూడా రైతులకు సమస్య రానీయమని చెప్పారు. ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు. రైతులు కూడా వడ్లను ఆరబెట్టి 17 శాతం లోపు తేమ ఉండేట్టు చూడాలని కోరారు. వడ్లను అమ్మిన 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. కేవలం కొనుగోలు కేంద్రాలలో వడ్లను అమ్మి ట్రక్ షీట్లు పొంది రైతులు ఇండ్లలో ఉండచ్చని, రైస్ మిల్లులకు తిరగాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమకు రైతులు నేరుగా సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మర్రి రంగారావు,మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, ఆర్టీవో నెంబర్ రావుల మురళీ, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, చిలువేరు సమ్మయ్య గౌడ్ ఎమ్మార్వో, వివేక్, ఎంపీడీవో క్రాంతి కుమారి, వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు, వెంకన్న, కొండ సురేష్,బిలియా, రాము, డైరెక్టర్లు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

- **వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య**






వరంగల్ ప్రతినిధి,నవంబర్ 14,తరంగాలు : వర్ధన్నపేట మండల కేంద్రంలోని మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్యతో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా శుక్రవారం ప్రారంభించారు. అనంతరం రాయపర్తి మండల కేంద్రంలో ఐకెపి, పిఎసిఎస్, పెరికేడు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని. అదేవిధంగా పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో, రావూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి,సమర్థ నిర్వహణకు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రావూరు కొనుగోలు కేంద్రం అనుకూలంగా లేనట్టు గమనించిన కలెక్టర్ వెంటనే ఈ కేంద్రాన్ని వేరే ప్రదేశంలోకి మార్చాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ లో నమోదు చేసి వెంటనే లారీల ద్వారా మిల్లులకి తరలించాలన్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. తేమా శాతం చెక్ చేయాలని, ప్రతిరోజు సంబంధిత అధికారులు, మండల అధికారులు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీలు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను అందిస్తూ ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయలు చొప్పున మద్దతు ధర చెల్లించడంతోపాటు సన్న రకానికి అదనంగా 500 రూపాయలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈవో, ఇంచార్జ్ డిఆర్డిఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,టౌన్ ప్రసిడెంట్ మైస సురేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్ గాడ్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ,మాజీ కో ఆప్షన్ నంబర్ ఎండి అన్వర్,కేంద్రాల నిర్వహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే నాగరాజు



హైదరాబాద్, నవంబర్ 14, తరంగాలు : స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ నాంపల్లిలోని గాంధీభవన్‌లో యువజన, క్రీడల శాఖ మంత్రి వాకటి శ్రీహరితో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, “దేశ స్వాతంత్ర్యం తర్వాత అభివృద్ధి పయనాన్ని శాస్త్రీయ దారిలో నడిపించిన మహానేత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సేవలు అపారమైనవి అన్నారు. పిల్లలను దేశ భవిష్యత్తుగా భావిస్తూ విద్య, విజ్ఞానం, శాంతి, ప్రజాస్వామ్య విలువలకు ఆయన వేసిన పునాది భారతదేశ పురోగతికి దోహదపడింది. నెహ్రూ ఆలోచనలు, సిద్ధాంతాలు నేటికీ దేశ యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయి. ప్రతి భారతీయుడు ఆయన చూపించిన మార్గాన్ని అనుసరిస్తే దేశం మరింత ఉన్నత స్థానానికి చేరుకుంటుందిని పేర్కొన్నారు. అంతేకాక, సమాజ నిర్మాణంలో శాంతి, సహనం, ఐక్యత వంటి విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిసి రోడ్ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 14, (తరంగాలు) : మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు స్టేషన్గన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు రఘునాథంపల్లి గ్రామంలో ఎస్సీ సబ్బులన్ నిధుల నుండి 10 లక్షలు నిధులు మంజూరు చేయించిన కడియం శ్రీహరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అట్టి నిధులతో రఘునాథపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి పెద్దిరెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీల పోరం జనగాం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి సుధీర్ రెడ్డి, బొమ్మినేని రాజిరెడ్డి, బొమ్మినేని పాపిరెడ్డి,టేకుమట్ల కనకయ్య,చల్ల సమ్మయ్య,తాజా మాజీ వార్డ్ నెంబర్లు ఎడ్ల శేఖర్,ఎడ్ల రామచందర్,ఎడ్ల తిమోతి, చింతల శంకర్,భోగం సాయిలు, నీలకంటి కుమారస్వామి, భోగం ఎల్లయ్య, ముప్పిడి అనిల్ రెడ్డి,మల్ల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు

# మానసిక పరిస్థితి బాగు లేక వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య




తరంగాలు, 14 నవంబర్ గొల్లపల్లి (ధర్మపురి ఆర్ సి) : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల్ రంగధాములపల్లి గ్రామం లో శుక్రవారం ఉదయం 7:00 గంటల సమయంలో రంగదామునిపల్లి గ్రామానికి చెందిన ఈర్తి హనుమంతు తండ్రి పెద్ద పోచమల్లు 47 సంవత్సరాలు కులం యాదవ అనునతడు గత కొన్ని సంవత్సరాల నుంచి ఆరోగ్యం బాగా లేనందున మరియు మానసిక పరిస్థితి బాగాలేక రంగదాంపల్లి గ్రామ శివారులో గల మామిడి చెట్టుకు ఉరివేసుకొని మ-రణించినాడని మృతుని భార్య ఈర్తి మల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి హెడ్ కానిస్టేబుల్ వి వెంకటేశం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమైనది

# మద్నూర్ బాలుర గురుకుల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



తరంగాలు న్యూస్ మద్నూర్ నవంబర్ 14 : కామారెడ్డి జిల్లా మద్నూరు తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం మరియు జూనియర్ కళాశాలలో జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నెహ్రూ చిత్రపటమునకు పూలమాలలను వేశారు. విద్యార్థులు గురువుల పాత్రను పోషించారు. 10 వ తరగతికి చెందిన 70 మంది, విద్యార్థులు ఇంటర్ రెండవ సంవత్సరానికి చెందిన 23 మంది విద్యార్థులు ఒకరోజు గురువులుగా పాఠాలను బోధించారు. తెలుగు, సంస్కృతం, హిందీ, ఆంగ్లము, గణితము, భౌతిక, రసాయన, జీవ, జంతు, విజ్ఞాన, సాంఘిక శాస్త్రాలను శ్రద్ధగా పిల్లలకు బోధించారు. విద్యార్థులు, అధ్యాపకులు మాట్లాడిన మాటలు,సందేశాలు సభను అలరించాయి. దేశభక్తి గేయాలు నాటికలు, ఏకపాత్రాభినయం, మొదలగునవి ఆకట్టుకొన్నాయి. బంగారు భవిష్యత్తుకు బాల్యమే మూలమని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. నెహ్రూగారి జీవన సత్యాలను గుర్తు జేశారు. మహనీయుల చరిత్రలను చదవాలని , భావిభారత నవనిర్మాణానికి బాలలే మంచి పునాదులు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ వార్డెన్ రాము, ఉపాధ్యాయులు-బచ్చు సుమన్, వేణుగోపాల్, సంతోశ్, జాదవ్ గణేశ్, ప్రవీణ్ కుమార్, దత్తు, గంగాప్రసాద్, సంజు, అశోక్, హన్మాండ్లు, నాగరాజు పాల్గొన్నారు.



# చిరు వ్యాపారస్తులకు ఉపాధి పెంపొందించడమే లక్ష్యం

## - ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు

వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 14, తరంగాలు : సరైన ఉపాధి లేక ఆర్థికంగా వెనుకబడిన చిరు వ్యాపారస్తులకు ఉపాధి పెంపొందించడమే లక్ష్యమని ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన తోటకూరి శ్రీధర్,రత్నాకర్, శ్రీనివాస్ తో పాటు కొత్తపల్లి గ్రామంలోని లబ్ధిదారునికి ఎగ్ కార్ట్స్ ను ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు ముఖ్యఅతిథిగా హాజరై అందజేసి ప్రారంభించారు. అనంతరం యాజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షాప్ యజమానులు ఎర్రబెల్లి వినీత్ రావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదగాలని, అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద మాజీ సర్పంచ్ పెంచికాల కుమారస్వామి, పట్టణ ప్రజలు తదితరులు ఉన్నారు.












# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం..

## - సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..

తరంగాలు, 14 నవంబర్, గొల్లపల్లి (ధర్మపురి ఆర్సి) : జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో నేడు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి మిఠాయి పంచి సంబరాలు చేసుకున్నారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ మాజీ సర్పంచ్ లు రేవెళ్ల సత్యనారాయణ గౌడ్ చిర్ర గంగాధర్ ఈర్నాల రాజేశ్వర్ రెవెల్ల లింగయ్య మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి తిరుపతి అత్తెన శివయ్య కట్ట లక్ష్మణ్ రావు కొక్కుల జలంధర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షులు కాషా గంగాధర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురంశెట్టి గౌతమ్ ఉపాధ్యక్షులు ఓర్సు విజయ్ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ మాజీ ఉప సర్పంచ్ కొండా వెంకటేష్ గౌడ్ నాయకులు ఆకుల సుమన్ గౌడ్ గడప రవి ఎల్లాల లింగారెడ్డి సట్ట ఎల్లయ్యా లక్ష్మణ్ బొల్లిశెట్టి నరేష్ గురిజాల బుచ్చిరెడ్డి తడగొండ విజయ్ దేవరకొండ శ్యామ్ తాడూరి



సత్యనారాయణ కసారపు ప్రవీణ్ గౌడ్ చెవులమద్ది గంగాధర్ మజ్జు రవి గంగన్న ఓర్పుల రవి విక్రమ్ యూత్ కాంగ్రెస్ నాయకులు నల్ల విక్రమ్ రెడ్డి ప్రశాంత్ సుధీర్ ప్రవీణ్ నవీన్ పాల్గొన్నారు

# ఎన్ హెచ్ ఎం కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్కు, డిఎంహెచ్వోకు వినతి

## - NHM ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 17న హైదరాబాద్లో మహాధర్నా విజయవంతం చేయండి

తరంగాలు, జగిత్యాల, నవంబర్ 14 : జిల్లా కేంద్రంలోని ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు. జిల్లా కలెక్టర్కు, డిఎంహెచ్వోకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా %ూ×ఖజ% నాయకులు వేన్న మహేష్ మాట్లాడుతూ %చీఎవీ% స్కీంలో దాదాపు 78 క్యాడర్లలో సుమారు 17,541 మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధులు నిర్వహిస్తున్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరు పేద, మధ్య తరగతి చెందినవారు. ప్రతి నెలా 1వ తేదీన జీతం అందితే తప్ప వారి కుటుంబాలు నడవని పరిస్థితి ఏర్పడిందని ఉన్నారు. గత సెప్టెంబర్, అక్టోబర్-2025 (2 నెలల) జీతాలు అందకపోవటంతో కార్మికుల పరిస్థితి దయానీయంగా ఉన్నదని. కుటుంబ పోషణ కష్టంగా ఉన్నదని అన్నారు. గతంలో అనేక సందర్భాలు జిల్లా స్థాయి



అధికారులకు వినతులు ఇవ్వటం జరిగిందని. కాని నేటి వరకు కూడా జీతాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యలు పరిష్కరించని కారణంగా గతంలో ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసిన ఫలితము రానందున ఈ నెల 17 నవంబర్ తేదీనహైదరాబాద్, కోఠి %చీఎవీ% డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉదయం 11 గంటలకు మహాధర్నా చేపట్టామని ఎన్ హెచ్ ఎన్ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. వెంటనే ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు పిఆర్సి, ఏరియర్స్ అలాగే ఒకటో తేదీ న వేతనాలు చెల్లించాలని వేంటనే సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు

# ఒక్కరోజు విద్యార్థుల స్వయం పరిపాలన



తరంగాలు (చొప్పదండి) (నవంబర్ 14) అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆర్నకొండలో బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు స్వయం పరిపాలన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా మారి ఈ కార్యక్రమాన్ని సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటపాటలతో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తన అనుభవాలను పంచుకుంటూ ఉపాధ్యాయుల కర్తవ్యాన్ని గుర్తించి అభినందనలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మిడి కనకరాజు ప్రిన్సిపాల్ తమ్మిడి శ్రీమతి ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# జీవన ప్రమాణాలు పెంచుకొని అభివృద్ధి సాధించాలని అవగాహన సదస్సు

## - డి.ఆర్.డి.ఏ మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహణ






తరంగాలు (ఆర్మూర్ క్రైమ్ ప్రతినిధి) నవంబర్ 14: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండల ప్రజాపరిషత్ హాల్ లో తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ - డి.ఆర్.డి.ఏ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమం పైన గ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు, వివో ఏ లకు గ్రామాలలో 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అవగాహన కల్పించడం జరిగింది. ప్రతీ ఒక్కరూ చదవడం వ్రాయడం నేర్చుకుంటే అంకెలు గుర్తించి వారి లెక్కలు వారు చేసుకొని నైపుణ్యాలను పెంచుకొని ఆదాయాలను పెంచు కోవడం తో పాటు ఆరోగ్యం, పోషణ మరియు వారి యొక్క జీవన ప్రమాణాలు పెంచుకొని అభివృద్ధిని సాధిస్తారని అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాలలో చదువు నేర్చుకున్న విద్యార్థులు, యువత, గ్రామస్థాయి లో పనిచేసే సిబ్బంది, వాలంటీర్ లు ప్రతీ ఒక్కరూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివాజీ,ఎంఈఓ, రాజారం,అన్నారు. ఈ శిక్షణకు ఏపీఎం భూమేశ్వర్ గౌడ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్పందన, అరుంధతి ఏపీఓ (అడల్ట్ ఎడ్యుకేషను) సిసి లు తిరుపతి, రవి, ప్రకాష్, సవిత, కల్పన,భాగ్యలక్ష్మీ,మాధవీలత, స్రవంతి. వివో అధ్యక్షులు, వివోఏ హాజరయ్యారు.


# తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రజా ప్రభుత్వం వైపే ఉన్నారు

## - మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



తరంగాలు, చొప్పదండి, నవంబర్ 14 : ఎన్నిక ఏదైనా గెలుపు మాత్రం కాంగ్రెస్ పార్టీదే అన్నట్టు ప్రతిపక్షాలకు రేవంత్ రెడ్డి బలమైన నాయకత్వం మరోసారి నిరూపిస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత పై 24 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించిన సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బాణ సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'పాస్‌పోర్ట్' పాస్‌లతో మహేశ్-రాజమౌళి మూవీ ఈవెంట్..




సూపర్ స్టార్ మహేశ్ బాబు, ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మహేశ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సంబంధించిన కీలక అప్‌డేట్స్ కోసం రేపు రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ ఈవెంట్ నిర్వహించనున్నారు. అయితే, ఈ ఈవెంట్ కన్నా ముందే అందుకోసం రూపొందించిన పాస్‌లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈవెంట్‌కు హాజరయ్యే అభిమానుల కోసం చిత్రబృందం 'పాస్‌పోర్ట్ స్టైల్'లో ప్రత్యేక పాస్‌లను తయారు చేసింది. పసుపు రంగు అట్టతో, దానిపై GLOBETROTTER EVENT, PASSPORT అని ముద్రించి ఉన్నాయి. ప్రీలుక్‌లో మహేశ్ మెడలో కనిపించిన త్రిశూలం లోగోను కూడా ఈ పాస్‌పై డిజైన్ చేశారు. లోపల మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్, రాజమౌళి ఫొటోలతో పాటు ఈవెంట్ గైడ్‌లైన్స్, మ్యాప్ వంటి వివరాలను పొందుపరిచారు. అచ్చం అసలు పాస్‌పోర్ట్‌లా కనిపించడం దీని ప్రత్యేకత. ఈ క్రియేటివ్ ఐడియా చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. కేవలం సృజనాత్మకతే కాకుండా దీని వెనుక పక్కా మార్కెటింగ్ వ్యూహం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సినిమా వర్కింగ్ టైటిల్ 'గ్లోబ్‌ట్రాటర్'కు తగ్గట్టుగా పాస్‌పోర్ట్ థీమ్‌ను ఎంచుకోవడం ఆసక్తిని పెంచుతోంది. ఇదే సమయంలో ఈ పాస్‌లపై వస్తున్న ప్రచారానికి దర్శకుడు రాజమౌళి స్వయంగా స్పష్టతనిచ్చారు. పాస్‌లు ఉన్న వారిని మాత్రమే ఈవెంట్‌కు అనుమతిస్తామని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అభిమానులను కోరుతూ ఓ వీడియో విడుదల చేశారు. ఇక ఈ చిత్రంలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే పాత్రలో, ప్రియాంక చోప్రా 'మందాకిని'గా కనిపించనున్నారని తెలుస్తోంది. ఇటీవల విడుదలైన 'సంచారీ' పాట ఇప్పటికే సోషల్ మీడియాలో రికార్డులు సృష్టిస్తోంది. శ్రుతి హాసన్ ఆలపించిన ఈ గీతం ట్రెండింగ్‌లో నిలుస్తూ సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది.

# అవతార్-3 వచ్చేస్తోంది




హాలీవుడ్ సంచలన దర్శకుడు జేమ్స్ కామెరూన్ సృష్టిస్తున్న దృశ్య కావ్యం 'అవతార్' సిరీస్‌కు సంబంధించి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ ఫ్రాంచైజీలో మూడో భాగంగా రానున్న 'అవతార్: ఫైర్ అండ్ ఆష్' సినిమా రన్‌టైమ్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం ఏకంగా 3 గంటల 15 నిమిషాల (195 నిమిషాలు) నిడివితో రానుండటం విశేషం. దీంతో 'అవతార్' సిరీస్‌లోనే ఇది అత్యంత అధిక నిడివి గల చిత్రంగా రికార్డు సృష్టించనుంది. గతంలో వచ్చిన 'అవతార్' (2009) మొదటి భాగం 2 గంటల 58 నిమిషాలు ఉండగా, రెండో భాగం 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' 3 గంటల 12 నిమిషాల నిడివితో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు మూడో భాగం అంతకుమించిన నిడివితో రాబోతోంది. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 2025 డిసెంబర్ 19న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పండోరా గ్రహం నేపథ్యంలో సాగే ఈ కథలో ఈసారి ఓ కొత్త విలన్‌ను పరిచయం చేయబోతున్నారు. 'వరాంగ్' అనే ఈ పాత్రలో నటి ఊనా చాప్లిన్ కనిపించనుంది. పండోరా జీవధార అయిన ఐవా (%జుఎఝు%)ను వ్యతిరేకించే తొలి నావి పాత్ర ఇదే కావడం కథలో కీలక మలుపు కానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు జేమ్స్ కామెరూన్ మాట్లాడుతూ.. "గత భాగాలతో పోలిస్తే ఇది మరింత ఉత్కంఠభరితంగా, భావోద్వేగభరితంగా, భారీ స్థాయిలో ఉంటుంది" అని తెలిపారు. సామ్ వర్తింగ్టన్, జోయ్ సల్డానా, సిగోర్నీ వీవర్, కేట్ విన్‌స్లెట్ వంటి పాత తారాగణంతో పాటు కొత్తగా ఊనా చాప్లిన్ కూడా ఈ చిత్రంలో భాగమయ్యారు. అవతార్ సిరీస్‌ను మొత్తం ఐదు భాగాలుగా ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. మూడో భాగం తర్వాత, నాలుగో భాగాన్ని 2029లో, ఐదో భాగాన్ని 2031 డిసెంబర్‌లో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే 'అవతార్' మొదటి భాగం ప్రపంచంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా చరిత్ర సృష్టించగా, రెండో భాగం మూడో స్థానంలో నిలిచింది. ఇదిలా

# పెళ్లికి ఎక్స్‌పైరీ డేట్ ఉండాలి

## - కాజోల్ సంచలన వ్యాఖ్యలు

సీనియర్ బాలీవుడ్ నటి కాజోల్ వివాహ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. పెళ్లికి కూడా ఓ 'ఎక్స్‌పైరీ డేట్' (గడువు తేదీ), 'రెన్యువల్ ఆప్షన్' (పునరుద్ధరణ అవకాశం) ఉండాలని ఆమె పేర్కొనడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా 26 ఏళ్లుగా వైవాహిక బంధంలో కొనసాగుతున్న ఆమె ఇలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం హాట్ టాపిక్‌గా మారింది.

వివరాల్లోకి వెళితే.. ట్వింకిల్ ఖన్నా, కాజోల్ కలిసి నిర్వహిస్తున్న 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' అనే సెలబ్రిటీ టాక్ షో తాజా ఎపిసోడ్‌కు నటులు విక్కీ కౌశల్, కృతి సనన్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్వింకిల్ ఖన్నా "వివాహానికి గడువు తేదీ, రెన్యువల్ ఆప్షన్ ఉండాలా?" అని ప్రశ్నించారు. దీనికి విక్కీ, కృతి, ట్వింకిల్ 'వద్దు' అని చెబుతూ రెడ్ జోన్‌లో నిలబడగా, కాజోల్ మాత్రం 'అవును' అంటూ గ్రీన్ జోన్‌లోకి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచారు.

వెంటనే ట్వింకిల్ ఖన్నా సరదాగా "అది పెళ్లి.. వాషింగ్ మెషీన్ కాదు కదా!" అని చమత్కరించారు. దీనికి కాజోల్ బదులిస్తూ, "నేను నిజంగానే అలా అనుకుంటున్నాను. మనం సరైన సమయంలో సరైన వ్యక్తినే పెళ్లి చేసుకుంటామని ఎవరు హామీ ఇస్తారు? గడువు ఉంటే ఎక్కువ కాలం బాధపడాల్సిన అవసరం ఉండదు. అలాగే, రెన్యువల్ ఆప్షన్ ఉంటే ఆ బంధానికి కొత్త అర్థం వస్తుంది" అని తన అభిప్రాయాన్ని స్పష్టంగా వివరించారు.



# రాశీ ఖన్నా కష్టం అంతాఇంతా కాదు!

ప్రముఖ నటి రాశీ ఖన్నా తన రాబోయే చిత్రం '120 బహదూర్' కోసం పడిన శ్రమను అభిమానులతో పంచుకున్నారు. ఫర్హాన్ అక్తర్‌తో కలిసి ఆమె నటించిన ఈ సినిమాలోని 'నైనా రా లోభీ' అనే పాట చిత్రీకరణ వెనుక ఉన్న కష్టాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తెలియజేశారు. సరైన షాట్ కోసం ఒకే లుక్‌ను మళ్లీ మళ్లీ రీక్రియేట్ చేయాల్సి వచ్చిందని, దాని కోసం చాలాసార్లు ముఖం కడుక్కోవాల్సి వచ్చిందని ఆమె వెల్లడించారు. ఈ మేరకు తన ఫొటోలను షేర్ చేస్తూ, "ఈ లుక్ కోసం వాడిన రంగులు, హస్తకళ, సాంస్కృతిక వివరాలు నాకు చాలా ప్రత్యేకం. ఈ పాట చిత్రీకరణలో సరైన టేక్ కోసం ఎన్నిసార్లు ముఖం కడుక్కొని, మొత్తం లుక్‌ను తిరిగి రీక్రియేట్ చేశానో నాకే గుర్తులేదు. రంగుల వాడకం, లెక్కలేనన్ని రీసెట్లు ఉన్నప్పటికీ నా హెయిర్, మేకప్ టీం ప్రతి టేక్‌లోనూ ఎంతో ఓపికగా, పర్ఫెక్ట్‌గా పనిచేశారు" అని రాశీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన లుక్‌ను ఎంతో సహజంగా, అద్భుతంగా తీర్చిదిద్దిన తన మేకప్, హెయిర్, కాస్ట్యూమ్ డిజైన్ బృందానికి ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఒక మంచి అవుట్‌పుట్ వెనుక ఇంతమంది కృషి ఉంటుందని ఆమె అన్నారు. జావేద్ అలీ, అసీస్ కౌర్ ఆలపించిన 'నైనా రా లోభీ' పాట ఒక అందమైన రొమాంటిక్ గీతం. ఇందులో ఫర్హాన్ అక్తర్, రాశీ ఖన్నా మధ్య కెమిస్ట్రీని చక్కగా చిత్రీకరించారు. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన '120 బహదూర్' చిత్రం, రెజాంగ్ లా సరిహద్దులో 120 మంది సైనికులు చూపిన వీరోచిత పోరాటం ఆధారంగా తెరకెక్కింది. రాజ్‌నీష్ 'రాజీ' ఘాయ్ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ నవంబర్ 21న విడుదల కానుంది.



# ఆయన పిలిస్తే అన్నీ వదిలేసి కాశీ వెళ్లిపోతా - రేణు దేశాయ్

సినీ నటి రేణు దేశాయ్ సినిమాలకు దూరంగా ఉంటున్నప్పటికీ సోషల్ మీడియా ద్వారా నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్ లో పెట్టిన ఒక పోస్ట్ మరోసారి చర్చనీయాంశంగా మారింది. శివుడు పిలిస్తే అన్నీ వదిలేసి కాశీకి వెళ్లిపోవడానికి తాను సిద్ధంగా ఉన్నానంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. కాశీ క్షేత్ర పాలకుడైన కాల భైరవుడి జయంతిని పురస్కరించుకుని రేణు దేశాయ్ ఇటీవల కాశీని సందర్శించారు. ఈ సందర్భంగా కొన్ని ఫొటోలను షేర్ చేస్తూ ఆధ్యాత్మిక భావాలతో కూడిన ఒక సందేశాన్ని పోస్ట్ చేశారు. "కాల భైరవ జయంతి రోజున మనం రక్షణ కోరుకోకూడదు. మనమే రక్షకుడిగా మారాలి. కాల భైరవుడు మీ వెంట నడుస్తూ మిమ్మల్ని నడిపిస్తాడు. ఆ పరమేశ్వరుడు పిలిచినప్పుడు మీరు అన్నీ వదిలేసి కాశీకి వెళ్తారు. నేను కూడా అంతే, శివుడు పిలిచినప్పుడు అన్నీ వదిలేసి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను" అని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. కొంతకాలం క్రితం తాను సన్యాసం తీసుకుంటానని రేణు దేశాయ్ ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. గతంలో రెండో పెళ్లి చేసుకుంటానని చెప్పిన ఆమె, అనూహ్యంగా సన్యాసం వైపు మొగ్గుచూపుతున్నారంటూ అప్పట్లో పెద్ద చర్చే నడిచింది. ఇప్పుడు కాశీకి సంబంధించిన పోస్ట్ పెట్టడంతో, ఆమె తన సన్యాస నిర్ణయానికే కట్టుబడి ఉన్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రేణు దేశాయ్ తన పిల్లలు అకీరా, ఆద్యల బాగోగులు చూసుకుంటూ వారికి పూర్తి సమయం కేటాయిస్తున్నారు. తరచుగా పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ, పిల్లలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల విలువను తెలియజేస్తున్నారు. ఆమె ఆధ్యాత్మిక ప్రయాణంపై పెడుతున్న పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**